17 వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,30 మార్చి 2024


## ఎన్నికల కంట్రోల్ రూమ్ పరిశీలించిన ప్రధాన ఎన్నికల అధికారి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ను పరిశీలించేందుకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఏలూరు విచ్చేసారు. తొలుత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా మీడియాలో ఎన్నికల ఏర్పాట్లు,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపైవచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం,వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అందుకు సంబందించిన వివరాలను తెలియజేస్తూ మీడియాలోవచ్చే ప్రతికూల వార్తలు,పిర్యాదులకు సంబందించి వివరాలు కంట్రోల్ రూం నుంచి జిల్లా ఎన్నికల అధికారి,సంబంధిత రిటర్నింగ్ అధికారులకు చేరవేయబడుతుందని పిమ్మట అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. సి విజిల్ పర్యవేక్షక విభాగాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లాలో ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సీఈఓ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. తొలుత సీఈఓ ముఖేష్ కుమార్ మీనాకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పూలమొక్కలను ఇచ్చి స్వాగతం పలికారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ,అసిస్టెంట్‌కలెక్టర్ శ్రీపూజ,డిఆర్‌వో డి.పుష్పమణి,జడ్పీ సీఈవో కె.సుబ్బారావు,సి విజిల్ నోడల్ అధికారి ఎన్.ఎస్ కృపావరం ప్రభృతులు పాల్గొన్నారు.





## స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలు పరిశీలన

- ప్రస్తుత వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏలూరు జిల్లాలో స్ట్రాంగ్ రూమ్‌లు ,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకుగాను ఎంపిక చేసిన ఏలూరు సిఆర్‌ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనాసందర్శించారు.ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు,చింతలపూడి, పోలవరం, నూజివీడు, కైకలూరు అసెంబ్లీ నియోజక వర్గాలకౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోగాజకవర్గాల ఓట్ల కౌంటింగ్‌కు వేరు,వేరు సముదా యాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి,సంబంధిత లేఔట్‌ను సీఈఓముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. ఇందుకు సంబందించిన వివరాలను జిల్లాకలెక్టర్‌వె.ప్రసన్న వెంకటేష్ సీఈవోకి వివరించారు. ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవలసిన భద్రతకు సంబంధించి జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ,ఇతర పోలీసు అధికారులకు సీఈఓ సూచనలు చేశారు. తొలుత పోలింగ్ పూర్తయిన తరువాత వచ్చే ఈవీఎం, ఇతర స్టాట్యూటరీ సామాగ్రిని స్వీకరించేందుకు రిసప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగాసీఈఓ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని, త్రాగు నీరు,టెంట్లు వంటివి పకడ్బందీగా ఏర్పాట్లుచేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. వీరి వెంట జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఏపీఓ ఎం.సూర్యతేజ, అసిస్టెంట్ కలెక్టర్ టి.శ్రీపూజ,డిఆర్‌ఓ డి.పుష్పమణి,ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి,వై.భవాని శంకరి,కె.అద్దయ్య, ఎస్డీసీలు ఎం.ముక్కంటి ,కె.భాస్కర్,కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీల కతీతంగా వెలమల సహకారం ఆశిస్తున్నా

**ఒక్క పెంటపాడుకే రూ.67 కోట్లతో అభివృద్ధి పనులు .. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**





**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడులో గణనీయంగా ఉన్న వెలమ సామాజిక వర్గీయులు అందరూ పార్టీలకతీతంగా తన విజయానికి సహకరిస్తారని ఆశిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి కొట్టు సత్యనారాయణ తన మనోభావాన్ని వెల్లడించారు. పెంటపాడు లోని దాసరి అప్పారావు ఇంటి స్థలంలో ఏర్పాటు చేసిన వెలమ సంఘీయుల ఆత్మీయ సమా వేశంలో పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి అధ్యక్షత మంత్రి కొట్టు మాట్లాడుతూ పెంటపాడు నుంచి వెలమ పెద్దలందరూ తన వద్దకు పార్టీలకు అతీతంగా ఐక్యంగా కలిసి వచ్చి తనను అడిగినవన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు.తనకు ముందు నుంచి వెలమ సామాజిక వర్గం అంటే ఎంతో గౌరవం, అభిమానం అని ఆయన పేర్కొన్నారు. ఈ సామాజిక వర్గానికి చెందిన బొడ్డు సాయిబాబాను మున్సిపల్ చైర్మన్ పదవికిపోటీ చేయించడంతో పాటు వైస్ చైర్మన్ పదవి, దాసరి హైమావతికి రెండుసార్లు ఎంపీపీగా అవకాశం కల్పించానన్నారు. ఈ విధంగా వెలమ సామాజిక వర్గానికి తాను ముందు నుంచి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. పెంటపాడు సంత మార్కెట్లో వ్యాపారుల కోరిక మేరకు ఎకరం స్థలాన్ని కేటాయించామన్నారు.చేసిన పనులన్నీ గుర్తుపెట్టుకుని తనకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. 2019 నుంచి 2024 వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన చూసి, జగనన్న సంక్షేమ పథకాలు చూసి మీ ఇంటిలో మంచి జరిగితేనే ఓటు వేయాలని తాము ఎంతో ధైర్యంగా అడుగుతున్నామన్నారు. అదే తెలుగుదేశం పార్టీ 2014 నుంచి 2019 వరకు తమ పరిపాలన ను చూసి ఓటు వేయమని అడిగే దమ్ము, ధైర్యం ఉందా అని ఆయన నిలదీశారు. మీకు ఎవరు మంచి చేశారు, మీకు ఎవరు మేలు చేశారు అనేది ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. వెలమ పేట నుంచి పెద్ద మెజారిటీతో తనను గెలిపించాలని కొట్టు అభ్యర్థించారు. ఈ 58 నెలల కాలంలో ఒక్క పెంటపాడు గ్రామానికే 67 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధి చేకూర్చిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సభలో కైగాల శ్రీనివాసరావు, ముప్పిడి సంపత్ కుమార్, కొలుకులూరి ధర్మరాజు, సంపతరావు కృష్ణారావు, ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు, పెంటపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కే.శివ కిరణ్, చెన్నా జనార్దన్ రావు, పసల చంటి తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జామి కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ సలుమూరి సూర్యప్రకాష్, పెంటపాడు మండలం యూత్ ప్రెసిడెంట్ కొవ్వూరి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, దేవాబత్తుల బాబి, కే పెంటపాడు, ఎంపీటీసీ పొట్ల ఏడుకొండలు, పలువురు వెలమ సంఘీయులు పాల్గొన్నారు.

## అవినీతిని నిరూపిస్తే బహిరంగ ఉరికి సిద్ధం

### అబద్ధాల జగన్ను సాగనంపుదాం పల్లెపోరులో బొలిశెట్టి



**పెంటపాడు,మేజర్‌న్యూస్:**వైసీపీప్రభుత్వంచేయాల్సినఅవినీతి అక్రమాలు హత్యలు చేసేసి వాటిని వేరేవారి ఖాతాలోకి నెట్టేసిన అబద్దాల జగన్ను సాగనంపుదామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు లో శుక్రవారం నిర్వహించిన జనసేన పల్లెపోరులో కూటమి నాయకులందరూ కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద ప్రజలు ఘన స్వాగతం పలికారు. పల్లెపోరు కరపత్రాలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ నియోజవర్గంలో ఒక అవినీతి తిమింగలం నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని నేను మున్సిపల్ చైర్మన్ గా చేసినప్పుడు ఏదైనా అవినీతి చేసినట్టు నిరూపిస్తే బహిరంగంగా ఉరి వేసుకునేందుకు సిద్ధమని అన్నారు.దీనిపై చర్చించే దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పెంటపాడు పల్లెపోరులో ప్రజల నుంచి ఎక్కువ విన్నపాలు వస్తున్నాయి. పెంటపాడు లో పేదలకు ఇళ్ల స్థలాలు పెంటపాడు లో ఇవ్వాలి కానీ జగన్నాథపురం లో ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే పెంటపాడు లో డ్రైనేజీ వ్యవస్థని మారుస్తాననీ మంచినీటి కొరత లేకుండాచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద అనకొండ జగన్ అయితే తాడేపల్లిగూడెంలో ఒక తిమింగలం ఉందనీ ఏ పని చేసిన రాష్ట్రాన్ని దోచేస్తున్న వీళ్లు ఓటు అడిగే హక్కు లేదనీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి ప్రజల్లోకి ఓటు అడగడానికి ఎలా వెళ్తారు అని ప్రశ్నించారు.

అటు జగన్ని ఇటు కొట్టు సత్యనారాయణ సాగనంపాలని జనసేన పార్టీ తెలుగుదేశం బిజెపి కలయిక ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తుందని రాబోయే ఎన్నికల్లో వారికి ఓటమి కూటమికి విజయం తథ్యమనిఈ దోపిడీ దొంగల్ని ఇంటికి పంపించే టైం ప్రజలు నిర్ణయించుకున్నారనీనాస్నేహితుడైన బొలిశెట్టి శ్రీనివాస్‌ని ఈ జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ,జనసేనటిడిపి బిజెపి కార్యకర్తలు నాయకులు భారీగా హాజరయ్యారు.

## 33 నిత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం..



**భీమవరం,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో ఉంటూ పోలింగ్ రోజు ఓటు వేయలేని 33 నిత్యవసర సేవల శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని,అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి ఫారం 12డిలను అందుబాటులో ఉంచాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొందన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విభాగాలు మెట్రో రైల్వే రవాణా (ప్రయాణికులు,సరుకు రవాణా) సేవలు పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ పొందిన మీడియా వ్యక్తులు. విద్యుత్ శాఖ, బీఎస్ఎన్ఎల్,పోస్టల్‌టెలిగ్రామ్, దూరదర్శన్, ఆలిండియా రేడియో,రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో.ఆపరేటివ్ సొసైటీలు,ఆరోగ్య శాఖ,ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్, విమాన యానం, రోడ్డు రవాణా సంస్థ,అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్‌పోలీస్, అంబులెన్స్ సేవల ,షిప్పింగ్,ఫైర్ ఫోర్స్,జైళ్లు,ఎక్సైజ్‌శాఖ,వాటర్ ఆథారిటీ,ట్రెజరీ సర్వీస్,అటవీశాఖ, సమాచార, ప్రజాసంబంధాల శాఖ,పోలీసు,పౌర రక్షణ- హోంగార్డులు, ఆహార పౌర సరఫరాలు- వినియోగదారుల వ్యవహారాలు,ఎనర్జీ (పవర్), ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా,ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, డిపార్ట్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూడి, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్,విపత్తు నిర్వహణ శాఖల వారు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ అన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**మండవల్లి, మేజర్‌న్యూస్:** మండవల్లి గ్రామంలో అర్.సి.ఎం చర్చ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గుడ్ ఫ్రైడే (పవిత్ర శుక్రవారం) సందర్భంగా జరుగుతున్న శిలువయాత్రలో శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గుడ్ ఫ్రైడే సందేశం అందించారు.సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించి,తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచి,పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో యావత్ మానవాళికి బోధనలు చేశారు.ఆయనే ఏసుక్రీస్తు.యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డారు.

యేసు క్రీస్తు మరణిస్తే శుభ శుక్రవారం లేదా గుడ్ ఫ్రైడే అని ఎందుకు పిలుస్తున్నాము? అసలు శుభం ఎలా అవుతుంది?గుడ్ ఫ్రైడే లేదా శుభశుక్రవారం చాలామంది తెలియని వారు గుడ్ ఫ్రైడే అంటే ఏదో పండగలా భావిస్తారు. ఇందుకు కారణం ఆ పదంలో గుడ్ అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను ఏసుక్రీస్తు సిలువపై పణంగా పెట్టారని చెబుతారు. జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. ప్రార్థనలో గడుపుతారు.

యావత్ మానవాళి ఏసుక్రీస్తు చూపిన ప్రేమ శాంతి సమానత్వం మార్గాలలో అనుసరించాలని ఆకాంక్షిస్తూ,ఆ యెహోవా దేవుడు ప్రేమకు, త్యాగానికి ప్రతీక అయిన యేసు ప్రభువు కృప కటాక్షం ప్రతి కుటుంబానికి కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సిలువ మోశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రవీణ్, సంఘ కాపరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### సెయింట్ థెరిస్సా స్కూల్ నుండి అమలోద్భవి కతీడ్రల్ వరకు భారీ ర్యాలీ





**ఏలూరు, మేజర్ న్యూస్:** పాపుల రక్షణ కొరకు సిలువమాను ఎక్కిన లోక రక్షకుడు ఏసు ప్రభువు అని, ఆయన త్యాగం, ప్రేమ, కరుణ, దీనుల పట్ల ఆయన చూపిన ఆదరణఅనంతంఅనిఏలూరుఆర్.సి.యం పీఠాధిపతి జయరావు పొలిమె ర అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీలు, సిలువ మార్గం జేవియర్ నగర్ లోని అమలోద్భవి కతీడ్రల్లో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ప్యారిష్ ప్రీస్ట్ ఇంజమాల మైఖేల్ నేతృత్వంలో కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరయిన బిషప్ జయరావు తెరిస్సా స్కూలు నుండి సిలువ మార్గాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆయన సిలువ మోశారు.దాదాపుగామూడున్నర కిలోమీటర్ల దూరం సాగిన సిలువ మార్గంలో వేలాదిమంది స్త్రీలు, పురుషులు, యువతి, యువకులు బైబిల్ చదువుతూ, కీర్తనలు పాడుతూ క్రమశిక్షణతో, ఆధ్యాత్మిక ప్రార్ధనలతో జేవిఆర్ నగర్‌లోని చర్చి వద్దకు గంటన్నర సమయం పాదయాత్రలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు ప్రత్యేక ప్రార్థన సమావేశాన్ని బిషప్ జయరావు ప్రారంభించారు. ఈ ప్రార్థన సమావేశంలో ఫాదర్లు ఇంజమాల మైకేల్, సహాయక గురువు ఏ రాకేష్, జి మోజెస్, ఎం రాజు, ఇంజమాల పౌల్, ఆల్ఫోన్స్, తదితర ఫాదర్లు,సిస్టర్లు సంఘస్తులు, చర్చి పెద్ద, ఏఎంసీ డైరెక్టర్ జక్కుల బెనర్జీ, జేవియర్ మాస్టర్ గాయక బృందం పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలి



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** నరసాపురం అసెంబ్లీ అభ్యర్థిగా తెలుగుదేశం, బిజెపి బలపరిచిన జనసేన పార్టీ నాయకుడు బొమ్మిడి నాయకర్‌ను అత్యధికమెజార్టీతో గెలిపించాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ అన్నారు. శుక్రవారం నవరసపురం రోడ్ లోని మురళి కృష్ణ ఆక్వా ఫ్యాక్టరీ సమీప జనసేన ముఖ్య కార్యకర్త ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లతో నాయకర్ ఓటమిపాలయ్యారని, ఆ అనుభవాలను దృష్టిలోఉంచుకుని నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ సమావేశంలో నాయకర్ మాట్లాడుతూ మీ అందరికీ అందుబాటులో ఉంటూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశిస్తున్న సుపరి పాలన అందిస్తానని అన్నారు. డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, వర్ధనపు ప్రసాద్, కలవకొలనుతాతాజీ,తదితరులుమాట్లాడారు.ఈకార్యక్రమంలో నియోజక వర్గంలో పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు హాజరయ్యారు.



## బండారు ఆధ్వర్యంలో దేశం ఆవిర్భావ దినోత్సవం

**నర్సాపురం, మేజర్‌న్యూస్:**స్థానిక రాయి పేట కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అధ్యక్షతన తెలుగుదేశంపార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. రాజకీయ పార్టీలు అంటే అధికారం అనుభవించడానికి కాదు, ప్రజా సంక్షేమానికి పని చెయ్యాలనే ఆలోచన తో ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారని అన్నారు. దేశ రాజకీయాలతో పాటు రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నియంతృత్వ పాలన కొనసాగుతున్న తరుణంలో తెలుగు వారి గుండె చప్పుడు దేశ వ్యాప్తంగా వినిపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి టిడిపి తీసుకెళ్లిందని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి కోసం తెలుగు ప్రజల సేవలో తెలుగుదేశం పార్టీ నిమగ్నమైందని అన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ వుండాలని కిలో రూపాయి బియ్యం, ప్రభుత్వ గృహాలు తదితర పథకాలను ఎన్టీఆర్ అమలు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలోతంగేళ్ళ నాగేశ్వరరావు, కొట్టు పండు, శింగంసెట్టి తాతాజీ, కొండేటి శ్రీను, చాగంటి రాము, రేవు ప్రభుదాస్, కడలి హనుమంత్, బోల్లంపల్లి వెంకట నారాయణ, మాండ్రు హేమలత, గాడి శివ గౌరీ, నడిపూడి కృష్ణ, అందే సత్యనారాయణ, సుంకర కృష్ణ, చినిమిల్లి యుగంధర్, గన్నవరపు శ్రీను, చాగంటి మల్లి, నరేంద్ర, పులపర్తి దత్తు, సాలపు కొండ, వల్లభు స్వామీ, తిరుమాని సుబ్బు, కాజా హేమ రెడ్డిం శ్రీను, పులపర్తి శ్రీధర్, సతీష్, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విధ్వంసకారులను ఎన్నుకుంటే రాష్ట్రం ప్రశాంతంగా ఉండదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఏర్పడిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు 13వ డివిజన్ వైఎస్సార్ కాలనీలో శుక్ర వారం సాయంత్రం నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలను కలుసుకున్నారు. కూటమికి అండగా నిలవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశి నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు..



# ఓటు హక్కు స్వేచ్ఛగా,నిర్భయంగా వినియోగించుకోవాలి

**మండవల్లి,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలపై శుక్రవారం ఏలూరు డిఎస్పీ ఇ శ్రీనివాసులు,కైకలూరు రూరల్ సీఐ కృష్ణ కుమార్,మండవల్లి ఎస్ఐ రామ చంద్ర రావు ,సిబ్బంది సాయుధ దళాలతో కలిసి మండవల్లి మండలం పలు గ్రామములలో రానున్నా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫుట్ పెట్రోలింగ్ ను నిర్వహించారు. ఎన్నికల లలో ప్రజలు పాటించ వలసిన విధి విధానాలు గురించి ప్రజలకు ఏలూరు డిఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా ఏలూరు డిఎస్పీ,కైకలూరు రూరల్ సిఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా భయ పక్ష పాతాలు లేకుండా వినియోగించుకొనుట కొరకు పోలీస్ వారు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నారు అని ప్రజలకు భరోసా కల్పించారు.



# స్వీప్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన ఎన్నికల అధికారి

## -కలెక్టరేట్‌లో ఫోటో ప్రదర్శన స్టాల్‌ను తిలకించిన మీనా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన సీఈఓ ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లాలో ఓటుహక్కుపై ఓటర్ల అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటర్లను చైతన్య పరిచేందుకు 'స్వీప్ ' కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలనీ ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వివరిస్తూ జిల్లాలో పోలింగ్ శాతం పెంచే విధంగా,ఏథికల్‌ఓటింగ్ జరపాలని 40 రోజులుగా 1756 కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొచ్చారు. 'అమ్మ పిలుస్తుంది' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా దూరప్రాంతంలో ఉన్న ఓటర్లకు జిల్లా యంత్రాంగం నుంచి ఆహ్వాన పత్రిక పంపి పోలింగ్ రోజు ఓటర్లను పిలిపించి వోటింగులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ఆహ్వాన పత్రికతో పాటు ఓటర్ల స్లిప్స్ కూడా పంపించమని సూచించారు. స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ని ముకేశ్ కుమార్ మీనా కీప్‌ఇట్ అప్ అని ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్‌సిఎం చర్చిలో శిలువ మోసిన వైసిపి అభ్యర్థి విజయ రాజు



**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం చర్చిలో చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మాజీగూడెం ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో గ్రామంలో సిలువ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో సిలువ ను మోసారు. ఈ ర్యాలీలో గ్రామస్తులు, క్రైస్తవులు, ఆర్సిఎం చర్చి క్రైస్తవ సోదరులు సోదరీమణులు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టి.నర్సాపురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టీ.నర్సాపురం ఆర్‌సిఎం చర్చి రెవరెండ్ ఫాదర్ కొప్పులరాయప్ప ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో సంఘ పెద్దలు విశ్వాసులు జరుపుకున్నారు. చర్చి పరిధిలోగల గ్రామస్తులు ర్యాలీగా అందరు రోడ్డు మార్గంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ,పాటలు పాడుతూ గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను తెలియజేస్తూ ముందుకు సాగారు.

# దేశం కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుక శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు నియోజకవర్గ యువ నాయకులు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికరా కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, సినీయర్ నాయకులు అధికారి అనంతరామారావు, బర్రె ప్రసాద్, బర్రె మురళి,గుడాల సునీత, కోలచన పద్మ, సావేత్రి, తిరుమని శశిదేవి, బొర్రా చిన్నయమ్మ, బస్వాని నాగమణి,పెమ్మడి శశిదేవి, షేక్ యూనిస్ బేగం ,చెల్లబోయిన కనకదుర్గ,పాల దుర్గా భవాని, పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** విశ్వవ్యాప్తంగా ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని పురస్కరించుకుని గుడ్ ఫ్రైడే వేడుకలు ముదినేపల్లి మండలంలో క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానం చేశారు. స్థానిక ఆర్సిఎం చర్చి ఫాదర్ మరియకుమార్ , సహాయ గురువు విజయ్ ఆధ్వర్యంలో సిలువ యాత్ర సాగింది. క్రీస్తు సిలువ యాత్రలో గీతాలను ఆలపించారు. ఎల్ ఈ ఎఫ్ , బేతేస్తు , కే ప్రభుదాస్ క్రీస్తు సంఘం , వై లాజరు , షారోన్ చర్చిలో కొర్నేలు , యేసురత్నం బాప్టిస్ట్ , సి ఎస్ ఐ , సాల్వేషన్ ఆర్మీ వివిధ సంఘాలలో ఆరాధనలు , సిలువ యాత్రలు కొనసాగాయి. గత 40 రోజులుగా విశ్వవ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రమల దినాల ముగింపు చేయడంతో పర్వదినాన్ని నిర్వహించారు.

# ఘనంగా 'దేశం' ఆవిర్భావ దినోత్సవం



**కుక్కునూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించటం జరిగింది. అనంతరం సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారయణ మాట్లాడుతూ ఆనాటి పరిస్థితుల్లో సినీరంగంలో అగ్రనటుడిగా ఉండి ప్రజలకు తనవంతు సేవ చేస్తూ రాష్ట్రం అంత పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసిన ఎన్టీఆర్ 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీ స్థాపించి అప్పటివరకు ఉన్న నిరంకుశ కాంగ్రెస్ పాలనను కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే తొక్కేసి అధికారంలోకి రావటం జరిగిందనీ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత పేదలకు కూడు, గూడు, గుడ్డ, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇలా రాష్ట్రంలో సుపరిపాలన అందించారని అందరూ కూడా వారు చూపిన మార్గంలో చంద్రబాబు నాయకత్వంలో ముందుకు వెళ్ళి పార్టీని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిచ్చుకల రాజు అంగిరేకుల బాలాజీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ఏసుక్రీస్తు మరణానికి, త్యాగానికి గుర్తుగా సంతాపాన్ని తెలియజేస్తూ క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటారు. క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే పవిత్ర దినం. బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే అంటే మానవాళి పాపాలను ఏసుక్రీస్తు సిలువపై ప్రాణాలను పణంగా పెట్టిన రోజు. అందుకే ఏసుక్రీస్తు జ్ఞాపకార్థం ఈరోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ డే అని కూడా పిలుస్తారు. సిలువ వేయబడిన మూడు రోజులు తర్వాత ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని ఆదివారం రోజు ఈస్టర్ గా క్రైస్తవులు జరుపుకుంటారు. పెదవేగి మండలం వ్యాప్తంగా న్యాయంపల్లి, విజయరాయి, వేగివాడ విచారణలోని క్రైస్తవులు సిలువ మార్గం పాటిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. విజయరాయి విచారణ గురువులు ఫాదర్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిలువ మార్గంలో దెందులూరు ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి పాల్గొని సిలువను మోయడంతోపాటు క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే యొక్క విశిష్టతను తెలియజేశారు. అనంతరం ఫాదర్ దివాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే న్యాయంపల్లి విచారణలో ఫాదర్ బాలస్వామి ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు సిలువ మార్గం నిర్వహించడంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు .

# గుడ్ ఫ్రైడే ప్రార్థనలో సిలువ మోసిన వికార్ జనరల్ ఫాదర్ బాల

**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** దేవుని త్యాగం ప్రజలందరి లోమార్పు శాంతి ప్రేమ అభివృద్ధి సాధించడంకోసమేనని ఆర్సి ఎం ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి బాల అన్నారు..గుడ్ ఫ్రైడే సందర్భంగా కామ వరపు కోట ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ పీటర్ ఆధ్వర్యంలోకామవరపు కోట గ్రామంలోసిలువ మార్గం ప్రత్యేక ప్రార్థనలు ర్యాలీ జరిగాయి. చౌత్నా సెంటర్ లో జరిగిన సభలోవికార్ జనరల్ ఫాదర్ బాల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన సేవాభావంతో దేవుని ఆశీస్సులతో జీవించాలన్నారు. నిరంతరం దేవుని ధ్యానంలో ఉండాలని, ఎంచుకున్న లక్ష్యాలు సాధనకు క్రమశిక్షణ,నిరంతర సాధన, దేవుని దీవెన ప్రధాన కారణాలు అన్నారు. కామవరపుకోటగ్రామంలో అన్ని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటలను ఏడు ప్రాంతాలలో ఫాదర్ పీటర్ వివరించారు అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు అధిక సంఖ్యలో ఆర్ సి ఎం సంఘస్తులు, సంఘ పెద్దలు,టీచర్లు,యువత మరియదళ సభ్యులు,సిస్టర్లు పాల్గొన్నారు.



# మహిళపై దాడి చేసిన టిడిపి నాయకులను శిక్షించాలి

## -రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరులోని కండ్రిగూడెంలో నివాసం ఉంటున్న అచ్యుత కుమారి అనే మహిళపై టిడిపి నాయకుడు రెడ్డి నాగరాజు అనే వ్యక్తి దాడి చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పరామర్శించారు. ఒక మహిళ పై ఇంత దారుణంగా దాడి చెయ్యడం ఒక చేతగాని చర్య చంద్రబాబు,లోకేష్ కు ఆడవాళ్లు అంటే ఆట బొమ్మలాగా కనపడుతున్నారా ? నీచాతి నీచంగా రాజీకి రమ్మని బేరాలు పంపుతున్నారు. అంటే మీకు అసలు బుద్ధి ఉందా? ఆవిడ గుండెల మీద దాడి చేసారంటే మీ క్రూరమైన రాజకీయం చేస్తున్నారంటే మీరు ఎలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, మీడియా ముఖంగా ఏలూరు టీడీపీ నాయకులను హెచ్చరిస్తున్నాం. ఎస్పీతో మాట్లాడి బాధిత మహిళకు న్యాయం చెయ్యాలని చెపుతున్నాం మహిళా కమిషన్ బాధిత మహిళకు అండగా ఉంటుంది. ఎవరైనా రాజకీయం కోసం ఆడవారిని అడ్డుపెట్టుకుంటే,కబడ్దార్ గుర్తుంచుకోండి మహిళా లోకం ఒక్కటైతే మీరు గాలిలో కొట్టుకుపోతారని హెచ్చరించారు.



# పెంటపాడులో ఎన్డీఏ అభ్యర్థి తరపున మూడు పార్టీల నేతల ప్రచారం

**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు పెద్ద శివాలయం వద్ద నుండి ప్రతి వ్యాపార సంస్థ వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరికి కూటమి గురించి ప్రచారం చేస్తున్న ముఖ్యమైన కూటమి నాయకులు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కలిసి జనసేనకు ఓటెయ్యండి అరాచక పాలనను అంతం బలకండంటూ నినాదాలతో ముందుకు సాగారు. మ్యానిఫెస్టోలను వ్యాపారస్తులు వద్దకు వెళ్లి వివరించి చెప్పుకుంటూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పనితీరు రాజధాని లేని రాష్ట్రంగా ఎలా మార్చారో తెలియజేసే విధంగా ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ క్రమంలో బొలిశెట్టి శ్రీనివాసు రహదారుల విషయం, వివిధ వ్యాపారస్తుల పై అధికార పార్టీ చేస్తున్న దాడుల విషయం ప్రస్తావిస్తూ కూటమి గెలుపుకి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పాతూరి రాంప్రసాద్ చౌదరి, కిలపర్తి వెంకట్రావు, జనసేన కు చెందిన కొనకళ్ళ హరినాథ్, పుల్లా బాబి వర్తనపల్లి కాశి, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని పెంటపాడు ప్రధాన రహదారిలో ప్రచారం చేశారు.



# ఎటువంటి ఆధారాలు చూపని రూ.6లక్షలు స్వాధీనం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాబోవు సార్వత్రిక ఎలక్షన్-2024 ను పురస్కరించుకుని ఎస్ఎస్‌టి గణపవరం ఎస్ఐ,ఎఫ్ఎస్‌టి అధికారి టిఎల్ సరస్వతి తన సిబ్బందితో కలిసి గణపవరం మండలం సరిపల్లి గ్రామము నందు హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గరలో ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్ వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా మొత్తం 6లక్షల14వేల700 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. భీమవరం నుంచి గణపవరం వస్తున్న ఎపి 39 ఎన్‌పి 2323 బలోర కారు,ఎపి 39 క్యు 3456 మాహెంద్ర-700 కార్లను ఆపి తనిఖీ చేయగా, ఇళ్ల రవీంద్రనాథ్ వద్ద 1లక్ష14వేల700 రూపాయలు,వేగేశ్న కాశీ వెంకట సుబ్బ రాజు వద్ద 5 లక్షల రూపాయల నగదు ఉన్నట్లు, మొత్తం 6లక్షల14వేల700 రూపాయలకు సంభందించి వారి వద్ద ఎటువంటి రసీదులు గాని,ఆధారములు గాని లేనందు వలన స్వాదీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ సూచనల మేరకు 50వేల రూపాయల కంటే అదనముగా డబ్బులు కలిగి ఉన్నందున వారి వద్ద నుంచి 6లక్షల14వేల700 రూపాయలను ఎఫ్ఎస్‌టి అధికారి స్వాదీనపరచుకోవడమైనదన్నారు. ఇప్పటి వరకు నిడమర్రు సర్కిల్ పరిధిలో మొత్తం 16లక్షల62వేల 600 రూపాయల నగదును సీజ్ చేసి, జిల్లా ట్రెజరీ వారికి వశపరచడం జరిగిందని,ప్రజలంతా 50వేల రూపాయల కంటే అదనముగా డబ్బులు కలిగి ఉంటే వాటికి సంభందించి సరైన పత్రాలు చూపించవలిసి ఉంటుందని నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# వైసిపిలో చేరిన 27 కుటుంబాలు

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెంలో టిడిపికి చెందిన 27 కుటుంబాలు వైసీపీలో చేరారు. వారిని వైసీపీలోకి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, సీనియర్ వైసీపీ నాయకులు జెట్టి గురునాధరావు వైసీపీ కండువాలు వేసి సాధనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి,బీవిఆర్ చౌదరి,పొన్నాల అనిత,గోపాల్ యాదవ్, వైసీపీ మండల అధ్యక్షులు,కౌన్సిలర్లు,వైసీపీ సీనియర్ నాయకులు,గ్రామ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆలోచించి ఓటు వేయండి

## ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజలంతా మంచి మనసుతో ఆలోచించి నరసాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నన్ను ఆశీర్వదించండి అంటూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. శుక్రవారం మండలంలోని వేముల దీవిలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ఇట్టి వద్దకే వచ్చి ఇచ్చే పెన్షన్ ,రేషన్ ను చూసి ఓటెయ్యండి. విద్యకు ఇచ్చే ప్రాధాన్యతను చూసి ఓటెయ్యండి. స్కూల్ భవనాలను చూసి ఓటేయండి.సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లను చూసి ఓటేయండి అని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీఉంగరాల రమేష్ నాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో మనకోసం మన నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని 27వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమ ం శుక్రవారం నిర్వహిం చారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, దేవిరెడ్డి ధర్మారావు, గణేశ్న శ్రీరామ్, బొమ్మిడి కృష్ణమూర్తి, తోట నాని, బెల్లంకొండ నాయుడు, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, పిప్పళ్ళ సుప్రజ, కొల్లు జయరాజు, కూనపరెడ్డి రామకృష్ణ, భారతి సురేష్, కుసుమ కిరణ్, మాసిరెడ్డి నాగరాజు, మండా గోపి, ఆకన దుర్గాప్రసాద్, పసుపులేటి అభి, గ్రంధి నాని, యాతం మహేష్, అడబాల నాని, గన్నాబత్తుల సాయి, మాసినేడి నాగేంద్ర మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన ట్రస్ట్‌కు లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు ఒక భక్తుడు లక్ష విరాళం సమర్పించారు. భక్తులు విజయవాడ గ్రామానికి చెందిన భూమన శ్రీనివాసరావు సతీమణి వెంకట సత్యవతి కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ పూజలు నిర్వహించుకున్నారు. నిత్య అన్నదాన భవనంవద్ద పథకానికి 1లక్ష116రూపాయలు విరాళాన్ని అందించారు. సూపరిడెంట్ డివియన్‌రాజు దాతకు అన్నదానం బాగుండును శ్రీవారి ప్రసాదాలను అందించి దాతను అభినందించారు.

# ఎస్సీ,బీసీల అభ్యున్నతి కోసమే టిడిపి ఆవిర్భావం



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పేద వర్గాలైన ఎస్సీ, బీసీ ల అభ్యున్నతి కోసమే ఆనాడు దివంగత ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాల మేరకే చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారని పలువురు టిడిపి నాయకులు అన్నారు. పాలకొల్లులో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం 42వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి , రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు ,పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి, పాలకొల్లు మండలం టిడిపి అధ్యక్షులు కోడి విజయభాస్కరరావు ,బందెల భాస్కరరావు, కెల్లా లక్ష్మీనారాయణ, గాదె సుబ్బారావు ,ఆనచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ నేతల ప్రచారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**మండలంలో ఉప్పు గొయ్యి.రాధికపేట.పెద్దపేట పుల్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం శుక్రవారం జరిగింది, పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త కోలుకులూరి అర్జునరావు ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లను కాంగ్రెస్ పార్టీకి వేసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం చేకూర్చాలని కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో అభిమానంతో ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన అప్పటి అనేక పథకాలు నేటికీ గుర్తు ఉన్నాయని, రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తే ప్రతి కుటుంబానికి కులమతాలకు అతీతంగా5 వేలు రూపాయలు అందజేస్తారని అన్నారు , ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎలమర్తి మోహనరావు,కాంగ్రెస్ నాయకులు గంటా నరసింహామూర్తి ,రత్నం, సందీప్,గోపాలరావు ,దొండపాటి ప్రసాద్ , తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# పేద ప్రజల అభ్యున్నతికి టిడిపి కృషి - మద్దిపాటి



**ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేస్తుందని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి మద్ది పాటి వెంకటరాజు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యమ్ నాగులపల్లిలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి మద్దిపాటి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి గుడిసె, కార్మికుడి చక్రం, రైతన్న, నాగలి జెండాగా వారి సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తిరుగులేని ఆధిక్యం సాధించి రాష్ట్రంలో అధికారం పగ్గాలు చేపట్టి, కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించి, దేశ రాజకీయాల్లోనే తెలుగుదేశం పార్టీ పెను సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవం అన్న ఎన్టీ.రామారావు ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తోపాటు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలిచారని వివరించారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి వారిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని కొనియాడారు. ఎన్టీ.రామారావు అడుగుజాడల్లోనే చంద్రబాబు నాయుడు పయనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్ర పధాన నిలిపారని తెలిపారు. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ఈ రాష్ట్రంలో గడచిన ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకుంటుందని అర్హులకు సంక్షేమ పథకాలు అందటం లేదని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులపై అనునిత్యం దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ప్రభుత్వం పై మండిపడ్డారు. సగటున రాష్ట్రంలోని ఒక్కో వ్యక్తి పై లక్ష రూపాయలకు పైగా అప్పు ఉందని తెలిపారు. పూర్తిగా అప్పుల్లో మునిగిపోయి, అభివృద్ధి ఆగిపోయిన రాష్ట్రాన్ని గట్టెక్కించే సత్తా అనుభవజ్ఞుడైన చంద్రబాబుకు నాయుడు కే ఉందని ఈ విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించి రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన సైనికులు బిజెపి నాయకులు రాష్ట్ర నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కునూరు మండలంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి పోలవరం డిఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి ఆదేశాలపై శుక్రవారం కుక్కునూరు సిఐ శ్రీనివాస రావు,ఎస్ఐ రామ కృష్ణ,సిబ్బంది, సాయుధ దళాలతో కలిసి కుక్కునూరు మండలంలోని వేలేరు,వెంకటాపురం,బంజారాగూడెం, ఉప్పేరు, చీరవల్లి, వింజరం ,మారేడుబాక, కుక్కునూరు గ్రామములలో రానున్నా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫుట్ పెట్రోలింగ్‌ను నిర్వహించారు. ఎన్నికలలలో ప్రజలు పాటించ వలసిన విధి విధానాలు గురించి ప్రజలకు కుక్కునూరు సిఐ,ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా కుక్కునూరు సీఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా భయ పక్ష పాతాలు లేకుండా వినియోగించుకొనుట కొరకు పోలీస్ వారు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నారు. గ్రామాలలో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు సిఐ శ్రీనివాస రావు హెచ్చరించారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మోసిన గుడాల గోపి



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:**పట్టణం లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ కిషోర్ ఆధ్వర్యంలో ఏసుప్రభు శిలువను మోసి ప్రత్యేక ప్రార్థన కూడికలులో గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ మానవాళి కోసం జీసస్ చేసిన త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే ఇతరులపై ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ శత్రువుల పట్ల క్షమ సహనం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా ఆయన మానవాళికి ఇచ్చిన సందేశాలు అని అయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మి గణపతి హెూమం



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో శుక్రవారం సంకట హర చతుర్థి సందర్భముగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించడం జరిగినది, ఈ హెూమం లో 15 మంది దంపతులు పాల్గొన్నారు, వీరికి శ్రీస్వామి వారి శేషవస్త్రములు ప్రసాదములు ఇవ్వడం జరిగినది, అలాగే ఈ పూజా కార్యక్రమ ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తల చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు పర్యవేక్షించారు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు .ఈ హెూమం జరిపించిన యాజ్ఞకబ్రహ్మ భమిడిపాటివెంకన్న కార్యనిర్వహణ అధికారియాళ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## ఏసు క్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్‌ఫ్రైడే



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడి మండలం ఫాతిమాపురం,ప్రగడవరం,అంతోనీ నగర్ పలు గ్రామాలలో పరిశుద్ధ సిలువ మార్గంలో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్. ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అంటే మన కోసం యేసు చేసిన అపారమైన త్యాగాన్ని గుర్తుచేస్తుంది ఈ రోజు మనం జీవితాన్ని ఆదరించడానికి, ప్రేమను మెచ్చుకోవడానికి, ఇతరులను క్షమించడానికి ఒక రిమైండర్‌గా ఉండనివ్వండి. అర్థవంతమైన గుడ్ ఫ్రైడేను జరుపుకోండి. ఈ దుఃఖపు రోజున, మీరు యేసు బేషరతు ప్రేమ,క్షమాపణలో ఓదార్పుని పొందండి అని అన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని జండా ఎగరవేసిన బిజెపి, జనసేన,తెలుగుదేశం ఉమ్మడి కూటమి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జగవరపు ముత్తారెడ్డి, చింతలపూడి టౌన్ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం,మండల ప్రధాన కార్యదర్శి కోంద్రు దేవా,ఐటీడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్,జనసేన జిల్లా కార్యదర్శి తూము విజయ్,ప్రగడవరం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చిన్నబాబు,జనసేన వీర మహిళ గుమ్మిశెట్టి భారతి,తదితరులు అత్యధికంగా పాల్గొన్నారు.

## మానవాళి కోసం ప్రాణాల్ని పణంగా పెట్టిన ఏసుక్రీస్తు



**కైకలూరు, మేజర్ న్యూస్ :** గుడ్ ఫ్రైడే సందర్భముగా సిలువ మార్గంలో శిలువ మోసిన జనసేన సమన్వయకర్త బివి రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశిలువ పై యేసు క్రీస్తు తన ప్రాణాలను పణంగా పెట్టి చేసిన మహా త్యాగమే గుడ్ ఫ్రైడే అని ,మానవాళి పట్ల క్షేమ ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ఇవన్నీ తన జీవితం, బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశం అని,సమస్త మానవాళి పాపాలకు శిలువపై జీసస్ ప్రాణాలను పణంగా పెట్టి యేసు చేసిన త్యాగాన్ని ప్రతిబింబించడానికి, ప్రార్థించడానికి, గుర్తుంచుకోవడానికి గుడ్ ఫ్రైడే పవిత్ర మైన రోజు అని,ఎదుటవారు బాగుంటేనే మనం బాగుంటామని కరుణామయుడు, ప్రేమకు, త్యాగానికి ప్రతీక అయిన ప్రభువు యొక్క ఆశీస్సులు ప్రతి కుటుంబానికి కలగాలని బీవీ రావు ప్రార్థించారు.

# తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ**

**పెనుగొండ,మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 42వ పార్టీ ఆవిర్భావ సందర్భంగా కేకులు కట్ చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ లో స్థానాన్ని కల్పించి చట్ట సభలకు పంపించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.కూడు గూడు గుడ్డ నినాదంతో ప్రజలే నా దేవుళ్ళు అని చాటి చెప్పి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని నింపింది అన్నారు. దేశంలోని తెలుగు దేశం పార్టీకి మహెూన్నత స్థానం దక్కించుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఘన విజయం సాధిస్తుందని కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన, రాష్ట్రములో చంద్ర బాబు పాలన వస్తుందని అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తారని అన్నారు. అరాచక, అవినీతి ,హత్య రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు,రాష్ట్ర సర్పంచ్ సంఘ గౌరవ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు, మండల అధ్యక్షులు వెలిచెట్టి బాబు రాజేంద్రప్రసాద్, గుత్తుల లోకేష్ ,జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు, పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోని, టౌన్ ప్రెసిడెంట్ కటికిరెడ్డి నానాజీ, క్లస్టర్ ఇన్చార్జెస్ మద్యం శెట్టి వెంకటేష్, మన్నే రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవిత్ర శుక్రవారం ప్రార్థనలు





## దర్భగూడెం విచారణలో సిలువ మార్గం

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:**గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు శిలువను మోస్తూ బాధాతప్త హృదయాలతో ప్రభువును ద్యానిస్తూగ్రామాలలో తిరుగుతూ ప్రార్థనలు చేశారు. లోక రక్షకుడు పుట్టిన రోజు క్రిస్మస్, శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే, సమాధి నుంచి తిరిగి పునరుత్థానుడిగా వచ్చిన రోజు ఈస్టర్. యేసు క్రీస్తు వారిని శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటూ క్రైస్తవులు శుక్రవారం నాడు అప్పలరాజుగూడెం నుండి ఏసుక్రీస్తు సిలువతో సిలువ మార్గాన్ని విచారణ గురువులు ఫాదర్ సాతులూరి అంతయ్య జోసెఫ్ తంబి సంఘ పెద్దలు ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో పశ్చాతాపం ప్రార్థనలతో ఏ పోలవరం, లక్ష్మీపురం గ్రామాల నుండి ప్రార్థనలు చేస్తూ మండలంలోని దర్భ గూడెం తల్లి దేవాలయంలో పశ్చాతాపం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. యేసుక్రీస్తు వారు శిలువ మీద ఏడు మాటలు పలికారు అని. గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవులు ప్రతి ఒక్కరూ ఆ ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుందామని పాదర్స్ అన్నారు. ఈ సిలువ మార్గంలో దర్భగూడెం విచారణలో ఉన్న బండివారుగూడెం, రుద్రకోట రాజుగూడెం, అప్పలరాజు గూడెం, ఏ పోలవరం, లక్ష్మీపురం, పి రాజవరం, తాటాకుల గూడెం, చీమలవారుగూడెం గ్రామాల్లో క్రైస్తవ విశ్వాసులు మరియు కన్య స్త్రీలు మర్యాదల సభ్యులు దీక్షాపరులు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో యువకులు శిలువ మార్గంలో పాల్గొన్న విశ్వాసులకు మంచినీళ్ల, మజ్జిగ సదుపాయం ఏర్పాటుచేశారు.

# దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి దాతల సహకారం

## అభినందనీయం:డీస్పీ లక్ష్మయ్య



**అగిరిపల్లి, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపడం తో పాటు వారి సమగ్ర అభివృద్ధికి దాతల సహకారం అవసరమని నూజివీడు డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లక్ష్మయ్య అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల ఎలిజబెత్ పాంటన్ లెగసీ ఆఫ్ హెూప్ - హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో శుక్రవారం ఫ్యూర్వాన్స్ హెూల్డింగ్ లిమిటెడ్-హైద్రాబాద్ వారి ఆర్థిక సహాయముతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 50మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళను అందచేసరు. ఈ కార్యక్రమం లో హీల్ -సిఈఓ కూరపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ తమ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా 18 సంవత్సరాల లోపు దివ్యాంగ బాలలు 170 మందికి గాను, 271కృత్రిమ కాళ్ళను, 276 వయోజన దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళను అందచేయుట జరిగిందన్నారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమములో హీల్ క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, ప్రముఖ వ్యాపారవేత్త దండమూడి శ్రీధర్, ఫ్యూర్వాన్స్ హెూల్డింగ్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధి స్వప్న, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, ప్రిన్సిపాల్ బి. సాయిబాబు, హీల్ క్రీడా విభాగపు ప్రతినిధులు కిషోర్, సుధాకర్, ఫెసిలిటీస్ డైరెక్టర్ టి. భాస్కర్, సమాజసేవకురాలు ఎల్. ద్రాక్షాయని, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధికోసమే మహిళపై దాడి ఘటన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఎన్నికల వేళ చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ టిడిపి కార్పొరేటర్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరు పవర్‌పేటలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ, 36వ డివిజన్ కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి తదితరులు మాట్లాడారు. ఇటివల ఏలూరు తంగెళ్ళమూడిలో ఒక దేవస్థానానికి సంబంధించి జరిగిన ఘర్షణలో ఒక మహిళపై జరిగిన దాడిని తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఉదంతంలో బాధితురాలిని ఏలూరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పరామర్శించి,వివరాలు తెలుసు కున్నారని చెప్పారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను ఏలూరు తీసుకువచ్చి, బాధితురాలిని పరామర్శించి, ధైర్యంచెప్పించడం తప్పుకాదని, అయితే బాధితురాలిని ప్రేరేపించి, లేనిపోనివి ఆమెతో చెప్పించాలని ప్రయత్నించడం దారుణ మని వారు పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్ పృధ్వీ శారద, తవ్వా అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పెదవేగిమేజర్ న్యూస్ :**తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా... విజయ రాయి గ్రామం లో, ఎన్టీఆర్ ఫోటోకి నివాళులర్పించి జెండా ఎగరవేసిన, గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడుపుగంటి సుందరయ్య గారు, పెదర్ల రాంబాబు గారు, ఈ కార్యక్రమంలో, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దారి బోయిన సత్యనారాయణ గారు, జిల్లా బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి బిర్లంగి పెద్దులు గారు, వార్డు సభ్యులు వీరంకి నాగరాజు గారు, మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్ గారు, %౦ఎ% సెల్ కార్యదర్శి దుక్కిపాటి విజయ్ కుమార్ గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెదార్ల యూత్ పాల్గొన్నారు

## హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణ మోహన్‌కు స్వాగతం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణ మోహన్ శనివారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో న్యాయ మూర్తులుతోజరగనున్న జ్యూడిషియల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక జిల్లా రెవెన్యూ గెస్ట్ హౌస్ నందు జిల్లా జడ్జి సి.పురుషోత్తం కుమార్,అదనపు ఎస్పీ స్వరూపరాణి,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదేవిధంగా మొదటి అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్ ,ఇతర న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణ మోహన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## 9 నెలలోనే టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్‌టిఆర్ దే



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి తదానంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదీన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు కూడు,గుడ్డ (ఆహారం ఇల్లు బట్టలు) నినాదంతో బడుగు బలహీన వర్గాలకి రాజ్యాధికారమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి,9 నెలలలో అధికారంలోకి తీసుకువచ్చి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాతయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు, బళ్లా రాజు.తిరుమల శెట్టి ఈశ్వర్ పరశు రాముడు,తిరుమణి గోపాలకృష్ణ తిరుమణి పాండురంగారావు రాజనాల పరుశురామయ్య,దున్న రంగారావు.కోపనాతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.